


# సూపర్తి

వెంపల నాగేంద్రకుమార్

నడుస్తూ, నడుస్తూ ఒక్కసారి ఆగి వెనుకకు చూసాను. ఏమీ కనిపించలేదు, నేను ఎంతో ప్రయాసపడి నడిచి వచ్చిన రహదారి తప్ప. ఆయాసం వస్తూంది నిరాశ, నిట్టూర్పులు పెరిగి పోతున్నాయి. ముందుకు చూస్తే అగమ్యగోచరం. రహదారికి అంతే కనపడుటలేదు. ఇంకా చాలా దూరం నడవాలేమో గమ్యం చేరడానికి.

ఎన్నో గతుకులు గుంటలు, ఒడిదుడుకులు పడుతూ లేస్తూ ఇంతవరకు నడిచేవచ్చాను. శక్తి క్షీణించిపోతుంది. ఇప్పటికే యాభై సంవత్సరాలు గడిచాయి. ''రోడ్ మీద ఎక్కువ దూరం నడువ వలసి వస్తే దారిన పోయే ఏ వాహనదారులనైనా కొంచెం లిఫ్ట్ అడగాలిరా! శ్రమ తగ్గుతుంది. ఇన్ఫిరియారిటీ కాంప్లెక్స్‌తో ఎవరిని అడగకుండా అలా వెళ్తుంటే ఎవరూ సహాయం చెయ్యరు కనీసం వారి దృష్టికి కూడ మనం కానరాము అన్న రాజు మాటలు చెవుల్లో గింగిర్లు పెడుతున్నాయి.

నిజమే! యాభై సంవత్సరాలుగా బ్రతుకు బాట మీద నడుస్తూనే వున్నాను. ఒంటరిగా ప్రారంభమైన నా బ్రతుకు ప్రయాణంలో భార్య, ఇద్దరు పిల్లలు భారమైనారు. కష్టాలు, కన్నీళ్ళు, సుఖాలు, సంతోషాలు అనే మైలు రాళ్ళు దాటుకుంటూ ప్రయాణం చేస్తూనే వున్నాను. ఇంకా గమ్యం చేరలేదు. ''పిల్లలు, భవిష్యత్తు ఏమిటి? వారి కోసం మీరేమి సంపాదించారు? వారు పెద్దవారైనాక పెళ్ళిళ్ళు ఎలాగ చేస్తారు?'' భార్య నిత్యపోరాటం! చాలీ చాలని జీతంలో పెద్ద బాధ్యతాయుతమైన ఉద్యోగం.''కన్నవాళ్ళకు కడుపు నిండా తిండి పెట్టడంతోనే సరిపోదు, కనే వాళ్ళ గురించి కూడా ఆలోచించి కష్ట పడాలిరా!'' ఎప్పుడో పోయే ముందు తల్లిదండ్రులు చెప్పిన కఠినమైన నిజాలు. ఆలోచిస్తూ, ఆలోచిస్తూ అలసిపోయానే తప్ప, నా వాళ్లకు న్యాయం చెయ్య లేక పోయాను. ఇంటికి వెళ్ళితే పెద్దదాని పెళ్లి గురించి, చిన్నవాడి పై చదువుల గురించి, గమ్యం తెలియని ఈ ప్రయాణంలో ఎవరో చేసే సహాయం గురించి నిస్సహాయంగా ఎదురు చూపులు! ఏమండీ ఎన్నాళ్ళండి ఈ కష్టాలు! భార్య మాటలు గుండెను పిండి వేస్తున్నాయి. నా రాక కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న పిల్లలు! ఓహ్హ్!

హఠాత్తుగా చెవులు చిల్లులు పడేటట్లు హారన్ మోత. ఉలిక్కిపడి ఆగి తలెత్తి చూసాను. ఎదురుగా పెద్దలోడ్‌తో ఒక లారీ ఆగివుంది. ''ఏమిటి భాయ్ ఆలోచిస్తూ నడుస్తున్నావు? రోడ్డు మీద ప్రమాదాలకు ఆస్కారం వుంది. కాస్త మెలుకువగా వుండి నడు''! లారీడ్రైవర్ అసహనంగా అంటున్నాడు. ''సారీబ్రదర్! ఏదో ఆలోచనలో పరిస్థితిని గమనించ లేదు'' అన్నాను. ''అది సరేగాని కొత్తగూడెం ఇంకా ఎంతదూరం వుంది?'' లారీని ప్రక్కకు తీసి కిందకు దిగి అడిగాడు. ఎన్నో మైళ్ళు దూరం ప్రయాణం చేసి అలసట తీర్చుకోవడానికి అన్నట్లుగా బద్ధకంగా వళ్ళు విరుచుకుంటూ! ''సుమారుగా ఇంకా రెండు వందల యాభై కిలోమీటర్లు వెళ్ళాలి'' అన్నాను నేను. ''ఓహో చాలా దగ్గరకు వచ్చేసాం'' అంటూ బీడి తీసి వెలిగించి పొగవదిలాడు విలాసంగా! అరె ఇతనేమిటి ఇంకా రెండువందల యాభై కిలో మీటర్లు దూరం వుందని తెలిసి కూడా తేలికగా మాట్లాడుతున్నాడు అనుకొన్నాను ''చాలాదూరం వుందికదా! కష్టం అనిపించదా''! అని అడిగాను ఆసక్తిగా!

అతను పకపకమని నవ్వుతూ! ''అరె భాయ్! ఇప్పటి వరకు మూడు వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చాను. రాత్రి పగలు అనే భేదం లేదు. ఆకలైతే రోడ్డు ప్రక్కనే వుండే హోటల్లో దూరుతాం. నిద్రవస్తే రోడ్డు ప్రక్క బండి ఆపి బండిలోనే నిద్ర. చాలావరకు ప్రయాణం పూర్తి చేసాను. ఈ బోడి రెండు వందల యాభై కిలోమీటర్లు గురించి ఎందుకు అంత బెంగ''! డ్రైవర్ మాటలు నాకు ఉత్తేజాన్ని కలిగించాయి. అతని పట్టుదల, నమ్మకం దృఢనిశ్చయం వలననే ఇన్నివేల కి.మీ. అవలీలగా ప్రయాణం చేసాడు అంత పెద్దలోడ్‌తో.

మరి బ్రతుకుబాటలో నా మీద నాకు నమ్మకం సన్నగిల్లిపోతుంది. ''చూడండి! ఇంత దూరం ప్రయాణం చేస్తున్నారు కదా! దారి పూర్తిగా తెలుసా? అని అడిగాను. అతను తల అడ్డంగా త్రిప్పుతూ దారి తెలియక్కర్లేదు భాయ్! దారిలో ఎన్నో వందల బండ్లు, మనుషులు కలుస్తారు. అందరిని అడుగుతూ ముందుకు అడుగు వెయ్యటమే మనపని! ఆటోమేటిగ్గా మనం గమ్యస్థానం చేరతాము. మరి ఎవరైనా పొరపాటుగా రాంగ్ రూట్ గురించి చెప్పితే'' నా ప్రశ్న. ''తస్సదియ్యా ఒకసారి అలాగే జరిగింది నాల్గు రోడ్ల జంక్షన్ ఒకటి దారిలో తగిలింది. ఎవరో దారినపోయే దానయ్యను అడిగాను. అతను చెప్పిన దారిలో సుమారు యాభై కి.మీ. వరకూ రాంగ్ రూట్‌లో వెళ్ళిపోయాను. తర్వాత తెలిసింది అది తప్పు దారి అని. వెంటనే వెనకకు తిరిగి వచ్చేసాను. కాకపోతే కాస్త శ్రమ ఎక్కువైంది'' అన్నాడు. నేను కుతూహలంగా మరి అలా తప్పు దారి గురించి చెప్పిన వాడి మీద కోపం రాలేదా? అని అడిగాను. అతను నవ్వుతూ! ''అతని మీద రాలేదు నామీద నాకే కోపం వచ్చింది'' అన్నాడు. ఏం ఎందుకని? అడిగాను. ''కాకపోతే వాడేదో తెలిసే చెప్పాడో? తెలియక చెప్పాడో? పొరపాటుగా ఆ మార్గంలో వెళ్ళాను. అంత దూరం వెళ్ళవలసిన శ్రమ వుండేది కాదు. మనం ముందుకు వెళ్ళాలి అంటే ప్రతి ఒక్కరిని అడుగుతూ వెళ్ళాలి''.

డ్రైవర్ నిర్లక్ష్యంగా అన్నా, ఆ మాటలు నాకు ఆణిముత్యాల్లా అనిపించాయి. నేను కూడా ఎవరిని ఏమీ అడగకుండా ఇంత దూరం గుడ్డిగా బ్రతుకు బాటలో నడిచాను. ఎవరి సలహాలను అడగకుండా ఇన్నాళ్ళు ఈ చాలీచాలని ఉద్యోగం చేస్తూ ఇంతవరకు బ్రతుకు బండిని ఈడ్చాను. లారీ డ్రైవర్ అన్నట్లుగా చాలా మందిని అడుగుతూ ముందడుగు వెయ్యాలి. ఎవరో ఒకరు మంచి సలహా ఇవ్వకపోరు. మనం చేసేదే కరెక్ట్ అనుకొనే కంటే ప్రతిమనిషి ఏంచేస్తున్నాడో గమనించాలి. వాటిలో మంచిచెడ్డలు బేరీజు వేసుకొని మనకు పనికి వచ్చేదానిని ఎన్నుకొంటే తప్పకుండా విజయం సాధిస్తాము. డ్రైవర్‌కి గుడ్‌బై చెప్పి ఎదురుగా వున్న రోడ్డును పరికించి చూసాను. రహదారి చాలా నునుపుగా కనిపించింది. నన్ను నేను చూసుకొన్నాను. యాభైసంవత్సరాల వయస్సు. అంటే మనిషి జీవితంలో సగమే అయ్యింది. బి.పి. షుగరు లాంటివి లేవు. ఒంట్లో నిశ్శత్తువ లేదు. మొదడు మొద్దుబారి పోలేదు. చురుకుదనం తగ్గలేదు. గమ్యం చేరడానికి ఎంతో ఓపిక వుంది. చేరతాను. తప్పకుండా గమ్యం అవలీలగా చేర్తాను అనుకుంటూ బయలుదేరాను.

గుమ్మంలోకి వుషారుగా అడుగు పెట్టిన నన్ను చూసి నా భార్య ఆశ్చర్యంగా చూస్తూ 'ఏమిటండి మంచి మూడ్‌లో వున్నారు' అంది. నేను ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ 'లక్ష్మీ! పిల్లలు ఏరి' అని అడిగాను ప్రక్క ఇంట్లో వాళ్ళ కేరమ్స్ ఆడుకోవడానికి వెళ్ళారు అంది. పాపం చాలాసార్లు కేరమ్ బోర్డు కొనమని అడిగారు. ఇంతవరకు కొనలేదు. ఒక కేరమ్ బోర్డు ఏమిటి? వాళ్ళు ఏది అడిగితే అది

విశ్వసించు-
విజయాన్ని పొందు

తెలుగు/హిందీ/
ఆంగ్లంలో లభించే
ఉచిత పుస్తకానికై
నేడే మాకు వ్రాయండి.

అబండెంట్ లైఫ్ రిసోర్సెస్
పోస్ట్ బ్యాగ్ నెం. 24,
సికింద్రాబాద్ - 500 026.

కొని ఇవ్వాలి అని నిశ్చయించుకున్నాను. మౌనంగా ఆలోచిస్తూ కూర్చున్న నాకు టీ త్రాగండి అంటూ లక్ష్మీ టీ కప్పు చేతికి ఇచ్చింది. ''లక్ష్మీ! నువ్వు పెట్టిన ఆవకాయ పచ్చడి ఒక చిన్న సీసాలో పెట్టి ఇవ్వు. అని అడిగాను ఎవరికండి? అని అడిగింది కుతూహ లంగా! ఏమీ లేదు ఒక ఫ్రెండ్‌కు ఇవ్వాలి అంటూ బాత్‌రూంలోకి వెళ్ళి ఫ్రెష్ అయ్యివచ్చాను.

చేతిలో చిన్న సంచితో బ్యాంక్ మేనేజర్ గారి క్యాబిన్‌లోకి అడుగు పెట్టిన నన్ను చూసి మేనేజర్ గారు సాదరంగా ఆహ్వానించారు.

గౌరవాభినందనలు పూర్తి అయ్యాక ''సార్ నేను ఒక చిన్న బిజినెస్ చేద్దాం అనుకొంటున్నాను కొద్దిగా లోన్ శాంక్షన్ చెయ్యగలరా?'' అని అడిగాను. ఆయన నన్ను పరీక్షగా చూస్తూ, చిన్న మంద హాసంతో అసలు మీరు ఏం చేస్తుంటారు అని అడి గారు.

''నేను ఒక డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో క్లర్క్‌గా పని చేస్తున్నాను. అఫ్‌కోర్స్! ఆ జీతం నా కుటుంబ పోష ణకు సరిపోవడం లేదు. నేను నా భార్య సహకారంలో వేణ్ణీళ్ళకు చన్నీళ్ళు తోడుగా అన్నట్లు చిన్న వ్యాపారం చేద్దామను కొంటు న్నాను'' అన్నాను ''మంచిదే! మరి మాకు సెక్యూరిటీగా ఏమి స్తారు? భూమి, ఇల్లు లేదా! బంగారం ఏదైనా హామీ వుండాలి. అంతేగాదు మీరు చేసే బిజినెస్, తిరిగి మా లోన్ వాయి దాలు సక్రమంగా కట్టగలిగేలా లాభాలు తెస్తుంది అని మాకు నమ్మకం కలగాలి అన్నాడు. సూటిగా నాకళ్లలోకి చూస్తూ. బహుశ అతను నా వయస్సును, శక్తిని అంచనా వేస్తున్నాడు.

''సార్! భూమి, ఇల్లు, బంగారం లాంటివేమైనా వుంటే వాటిని అమ్మి బిజినెస్ ప్రారంభించి వుండేవాళ్ళం. అవి లేవు. ఆఖరుగా మీరు మేము చెయ్యబోయే వ్యాపారం లాభాలు తెచ్చేదిగా వుండి మీ లోన్ సక్ర మంగా చెల్లించగలం అనే నమ్మకం మీకు కలగాలి అన్నారు. అంటే హామీలు ఎన్నివున్నా, వ్యాపారాభి వృద్ధికోసం తగిన కృషి, స్పెక్యులేషన్ ఖచ్చితంగా కావాలని మీ వుద్దేశ్యం. అవి పుష్కలంగా వున్నాయి అంటూ నా భార్య ఇచ్చిన పచ్చడిసీసా ఆయన టేబిల్‌పై వుంచాను. ఆయనకు అర్థంకాక నా వైపు ఆశ్చర్యంగా చూసాడు. ''ఏమీ లేదుసార్! నా భార్య పచ్చళ్ళు పెట్టడంలో మంచి ఎక్స్‌పర్ట్. ఎంతో శుచిగా, రుచిగా పెడుతుంది. మీరు కాస్త దయత లచి లోన్ శాంక్షన్ చేస్తే ఆ లోన్‌తో చిన్నగా పచ్చళ్ళ వ్యాపారం ప్రారంభిద్దాము అనుకొంటున్నాను'' అన్నాను దృఢంగా. ఆయన నన్ను నిశితంగా పరిశీ లిస్తున్నాడు. నా నిజాయితీ ఆయన కళ్ళలో ప్రతి బింబిస్తూంది ''నమ్మకమే కదా సార్ మా మీద మీకు కావలసినది. అది తప్పకుండా విజయవంతం చేస్తాము'' అన్నాను. ఆయన నన్ను ఎగాదిగా చూస్తూ ఏదో అనబోయాడు. ''నేను నవ్వుతూ మీరు కంగారు పడి ఏమీ ఆలోచించనక్కరలేదు. మీరు ఇంటికి వెళ్ళేటప్పుడు ఈ సీసా తీసుకువె ళ్ళండి. రాత్రికి భోజనాలు చేసేటప్పుడు దీని రుచి ఇంటిల్లిపాదికి చూపించండి. అందరూ సంతృప్తి పడ తారు. మీ కుటుంబ సభ్యులు అందరూ ఈ పట్టణ జనాభా అనుకోండి. వారి తృప్తిని వీరి తృప్తిగా భావించి బేరీజు వేసుకోండి. నా పచ్చళ్ళ వ్యాపారా నికి భవిష్యత్తు వుందో లేదో మీకే తెలుస్తుంది''. నా వాగ్ధోరణి నాకే ఆశ్చర్యం అనిపించింది. చాలా చిన్న చిన్న విషయాలకు కూడ ఇతరుల దగ్గర మాట్లాడ టానికి బిడియ పడే నేను ఏకంగా ఒక బ్యాంక్ అధి నేత వద్ద లోన్ గురించి నిర్భయంగా మాట్లాడటం నాకే ఆశ్చర్యం అనిపించింది. బ్యాంక్ మేనేజర్ ఏమ నుకొన్నాడో, ఏమో నెమ్మదిగా సీసా తీసుకొని తన టేబిల్ సొరుగులో వేసుకొన్నాడు.

బ్యాంక్ నుండి తిరిగి వస్తూ మా ఇంటికి కిరాణా సామానుల కొనే కొట్టుకు వెళ్ళాను. కొట్టు యాజ మాని నన్ను విష్ చేస్తూ ''ఏమి కావాలి సార్!'' అన్నాడు. అతనికి నాపై విశ్వాసం వుంది. ఏనాడు అతని బాకి నేను ఎగగొట్టలేదు. ఆయనతో నేను ప్రారంభించ బోయే వ్యాపారం గురించి చెప్పాను. దానికి ఆయన సహకారం గురించి అభ్యర్థించాను. పచ్చళ్ళకు కావలసిన సరుకుల్ని ఖాతా కోసం అడిగా ను. ఆయన ''దానిదేముంది సార్, మీలాంటి మంచి వారికి సహాయం చెయ్యడానికి మాలాంటి వారు ఎప్పుడు ముందువుంటారు'' అన్నాడు. నిత్యం వ్యాపార లావాదేవీల్లో ఎవరు నిజాయితీపరులో, ఎవరు కాదో చూడగానే పసిగట్ట గలిగిన ఘటికుడు ఆయన. అందుకేనేమో నాకు వెంటనే సమాధానం ఇచ్చాడు. అంతేకాదు ''మీరు ఇంటి దగ్గర స్వంతంగా పెట్టబోయే పచ్చళ్ళుకు మంచి గిరాకి వుంటుంది. కాబట్టి మంచి, మంచి సీసాల్లో ప్యాక్ చెయ్యండి. కొన్ని మాకు కూడా పంపించండి. మా దుకాణం ద్వారా మా ఖాతాదార్లకు అమ్ముతాం'' ఆయన మాటల్లో ఆయన వ్యాపార స్వభావం కన పడింది. వెల్ నా మొదటి కస్టమర్ సహకారం నాకు లభించింది. శుభశకునం అనుకొన్నాను.

లక్ష్మీ! లక్ష్మీ అంటూ పిలుస్తూ హుషారుగా ఇంట్లో అడుగుపెట్టాను. పిల్లలు ఇద్దరూ నాన్నగారు అంటూ వచ్చి నన్ను అల్లుకుపోయారు. వారిని దగ్గ రకు తీసుకొని తనివితీరా ముద్దాడాను. ఎన్నో రోజు లైంది వారితో ప్రేమగా మసులుకొని. లక్ష్మి రానే వచ్చింది. ఆమె కళ్ళలో ఎంతో తృప్తి. ''పిల్లలూ! మీ నాన్న గారు ఏదో సాధించారు అందుకే అంత హుషారుగా ఉన్నారు'' అంది ఎంతో సంతోషంగా! ''ఈరోజే కాదోయ్! నువ్వు సహకరిస్తే ప్రతిరోజు, నిత్యం ఆనందం మన ఇంట్లోనే వుంటుంది. అంటూ పచ్చళ్ళ వ్యాపారం గురించి చెప్పాను'' ఆమెకళ్ళు ఆనందంతో మెరిసాయి.

''నిజమేనండి మన ఇంట్లో మీరు ఒక్కరే కష్టప డటం గురించి నేను ఎంతో బాధపడేదాన్ని! చదువు సంధ్య లేకపోవడం వలన ఇంతవరకు నేను మీకు కుటుంబ పోషణలో ఏమీ సహాయం చెయ్యలేక పోతున్నాను అనుకునేదాన్ని. ఈవిధంగా నేను కూడా మీకు సహకరించగలను అని తెలిసి చాలా సంతోషంగా ఉందండి'' అంది మెరిసే కళ్ళతో నాకు ఒక్కసారిగా లారీ డ్రైవర్ గుర్తుకు వచ్చాడు. నిజమే అతనే నాకు ''రోల్ మోడల్'' అందరిని అడు గుతూ ముందుకు అడుగువెయ్య టమే మనపని భాయ్! ఆటో మేటి క్గా మన గమ్యం ఖచ్చితంగా చేర్తాము? అతని మాటలు పదేపదే గుర్తుకు రాగా ప్రేమగా భార్య భుజంపై చెయ్యివేసాను.

మరునాడు బ్యాంక్‌కు వెళ్ళిన నేను మేనేజర్ కళ్ళలో సంతృప్తిని పసిగట్టగలిగాను. నాకు అప్పుడే వ్యాపారంలో మెలకువలన్నీ తెలిసి పోతున్నట్లుగా ఫీలౌతూ ''సార్ నా గురించి ఏమీ ఆలోచించారు'' అని అడిగాను. ఆయన లోతుగా నన్నే చూస్తూ ''ష్యూరిటీ ఏమీ ఇవ్వలేక పోయినా, మీ మీద నమ్మకంతో ఒక పదివేల రూపాయిలు లోన్ ఇవ్వాలనుకొంటు న్నాము. మీరు అన్నట్లుగానే మీ భార్య చేతితో పెట్టిన పచ్చడి రుచి చాలా అద్భుతంగా వుంది. కాని అది ఒక్కటే చాలదు. వ్యాపారంలో శ్రద్ధ, పట్టుదల కావాలి. మా నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా వాయిదాలు క్రమంగా కట్టగలిగితే ముందు ముందు మీకు ఇంకా పెద్దగా మా నుండి సహకారం అందు తుంది'' అన్నాడు. ఎంతో కృతజ్ఞతతో ఆయన ఇచ్చిన లోన్ డబ్బులు తీసుకొని బయలుదేరాను.

మనుషుల్లో తప్పకుండా సహకరించేవాళ్ళు వున్నారు. వారిని గుర్తించి మనం వారి సహకారం తీసుకోవాలి. ఒక బ్యాంక్ మేనేజర్, ఒక కిరాణా కొట్టు యజమాని, నాభార్య వీళ్ళంతా నా వ్యాపారా భివృద్ధిని కాంక్షించేవాళ్ళు. అటువంటివారిని ఇంత వరకు గుర్తించకపోవడమే నేను చేసిన తప్పు. ఆలో చిస్తూ వున్న నాపై నాభార్య నిద్రలోనే చెయ్యి వేసింది నేను వుంటాను మీకు సహకారంగా అన్నట్లు. ఎంతో తృప్తిగా ఆమె తలపై నిమురుతూ మెల్లగా నిద్రలో జారుకున్నాను.

